# **Questions asked in  June 9th 2018**

1. రామాయణం లో వానరులు కోతులు గా ఉండటం లో గల అంతరార్థం తెలుపగలరు?. ఒకసారి ఒక అతను నాతో దీనిని ఆర్య-ద్రావిడ frame లో వ్యాసుడు north  వారు కాబట్టి south  వారైనా వానరులను కోతులుగా చూపించారు అని వాదించాడు. నా అజ్ఞానం వల్ల  సరిగ్గా ఖండించలేక పోయాను. నందీశ్వరుని శాపం గాక, ఇందిలో సాధనా పరంగా గాని, ఇంకే విధమైన అంతరార్థం ఉందా ? - తెలుపగలరు .

2. దేవతా వ్యవస్థ లో ఇంద్రాది దేవతలు, మనువులు, siddhulu, charanalu, vasuvulu, మరుత్గణములు, ప్రమదాది గణములు, మొ. ఉన్నాయి కదా.   ఈ ప్రపంచ నిర్వహణ లో, రక్షణ లో వీరి వీరి బాధ్యతలు, clarify చెయ్యగలరు.

3. గురువుగారికి పాదాభివందనాలు! పూజా విధానంలో కొన్ని సందేహాల్ని తీర్చగలరు

--> ప్రణవం చేర్చిన మంత్రం ఉపదేశం ఉంటే కానీ పలకరాదు కదా, మరి నిత్య పూజా విధానంలో అష్టోత్తర శతనామాలు పఠించేటప్పుడు ప్రణవంతో ఉంటుంది అది ఎలా చదవాలో తెలపవలసింది

--> ఆడవాళ్లు పూజా విధానంలోనూ, ఆలయంలోనూ గంట కొట్టరాదని ఎవరో చెప్పారు. అది నిజమేనా?

4. ఇంట్లో శివలింగార్చన చేసేటప్పుడు స్వామిని ఎలా పెట్టాలి ? పానవట్టం ఎటువైపు ఉండాలి ?

5. చాలా సంవత్సరాల క్రితం ఎవరో పూజకి పిలిచినప్పుడు దసరాల్లో అమ్మవారి యంత్రం ఇవ్వగా అది పూజలో పెట్టడం జరిగింది. అయితే యంత్రాదులు ఇళ్లలో పూజల్లో పెట్టరాదని మీ ప్రవచనాల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఇప్పుడు కర్తవ్యం ఏమిటో తెలియచెప్పవలసింది.

6. గురువుగారు నాకు ఏ మంత్రోపదేశమూ జరగలేదు, మీ ప్రవచనాలే సాధనాపరంగా వింటూ అందులో మీరు అందరూ చేసుకోదగ్గవి అని చెప్పిన మంత్రములనే  మహామంత్రములుగా స్వీకరించి మీ కృప వలన సాధన సాగించడం జరుగుతున్నది. కాసేపు అమ్మవారికి సంబంధించినది, కాసేపు శివునికి, కాసేపు విష్ణువు అలా చేసుకున్న తరువాత ఇష్టదైవ ధ్యానము ఇలా చెయ్యడం జరుగుతోంది. ఇది సరి అయిన పద్ధతేనా ?

7.మనది అయిన యోగ అభ్యాసం నేర్చుకోవాలని అని ఉంది. యోగ  శాస్త్రం తో దైవాన్ని అనుభవము లోకి తెచ్చుకోవచ్చు అని గురువుగారు (మీరు) చెప్పిన విషయాలు  కొన్ని ప్రవచనాలలో విన్నాక, మామూలు యోగ సెంటర్స్ అని చెలామణి అయ్యే స్కూల్స్ అన్నా ఇన్స్ట్రక్టర్స్  అన్నా ఒకానొక నిరాశ మరియు అసహనం కలిగింది.

ఇప్పుడు అసలైన  యోగ అభ్యసిసించాలి అంటే ఎలా నేర్చుకోవాలి, ఎక్కడ నేర్చుకోవాలి అనేది తెలియట్లేదు, ఎందుకు అంటే ఎటు చూసిన కమర్షియల్ గా యోగ ని వ్యాయామం గా అమ్మేవాళ్లే కనబడుతున్నారు. దయ చేసి ఎక్కడ మొదలు పెట్టాలో సేలవ ఇవ్వగలరు.

8. లలితా సహస్రనామం చదివినప్పుడు, ఫలశృతి తప్పనిసరిగా చదవాలా ?

9. ఎట్టి పరిస్థితులలోనైనా దివ్య స్మరణ నిరంతరము ధారగా ఎలా నిలుపుకోవాలి?

10. బాధలను భరించేశక్తి అటువంటి పరిస్థితులలో కూడా భగవంతుని స్మరణలోనే మనస్సు నిమగ్నమై ఉండటమెలాగ వివరించ ప్రార్ధన?

11.గురువుగారు మిమ్మల్ని కలసినప్పుడు నూతనోత్సహంతో దివ్యానందంతో ఉంటాము. నిత్యమూ అటువంటి పరమోత్సహంతో ఏ పరిస్థితులలోనైనా దైనందిన వ్యహారంలో ముందుకు సాగాలంటె మేము సరిగ్గా ఏమి చేయాలో కృపతో  తెలియచేయ ప్రార్ధన?

12. భగవంతుడు కరుణతో ప్రసాదించిన దినాన్ని ప్రాతఃకాలమున మెలకువరాగానే మన సంకల్పాన్ని ఏవిధంగా భగవంతునితో అనుసంధించుకోవాలో తెలియజేయప్రార్ధన? విశ్వశాంతికి కూడ ఏవిధంగా సంకల్పం చేయమంటారో తెలియజేయ ప్రార్ధన?

13. మండోదరి ముందు వాలి కీ , తరవాత రావణుడి కీ , ఆ పైన విభీషణుడి పట్టపురాణి గా ఉన్నది అని ఒక చోట చదవటం జరిగింది. ఇది నిజమేనా చెప్పగలరు

14. ఇప్పటికి కూడా మన దేశం లో ఇంకా వరకట్నం కొరకు వేధింపులూ, చంపెయ్యటాలు లాంటివి జరుగుతూనే ఉన్నాయి. పైగా అవి మన సంప్రదాయం లో భాగం గా పరిగణింపబడుతున్నాయి. వీటివల్ల పూర్తి వ్యవస్థకే చెడ్డపేరు వచ్చింది. దీనిని గురించి నిజానిజాలు చెప్పగలరు

15. ధ్యానం మొదటి దశలో రూప ధ్యానం చెయ్యవచ్చా ?
సాధకులు ఇష్ట దైవ రూపం ధ్యానం చెయ్యాలా లేక ఒక ప్రత్యేక మూర్తి పైన చెయ్యలా ( ఉదాహరణకు దక్షిణ మూర్తి )

16. స్త్రీలు వెండి శివలింగంపై అభిషేకం చేయొచ్చు అని మీరు ప్రవచనం లో చెప్పారు. క్రింద రాసిన వాటితో దేనితో చేయొచ్చు/చేయకూడదు? కారణం కూడా తెలియజేయగలరు?
నీరు, గంగ జలం , పాలు,పెరుగు, నెయ్యి,
తేన,గంధం,పంచదార,భస్మం,కుంకుమ ,పసుపు ,పళ్లరసాలు

17. స్వాహాకారం అగ్నిలో ఆహుతి వేసేటప్పుడు మరియు ఆచమనం చేసేటప్పుడు కూడ వాడతారు.వీటికి సమన్వయము ఏమిటి?

18. పంచ యజ్ఞాలు అంటే ఏమి అనేది పలుమార్లు చెప్పారు. అవి ఎలా చేయాలి ? ఇప్పటి కాలం ప్రకారం దీనిని కనీసం ఏవిధానంగా చేయవచ్చు?

19. గురువుచేత (భర్త ద్వారా) మంత్రోపదేశం పొందిన భార్య, భర్త మరణించాక ఆ మంత్ర జపం ఇక చేయరాదని కొందరు చెప్తున్నారు. అది నిజమేనా?

20. స్త్రీలు ఆదిత్య హృదయం చదివిన తరువాత సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇవ్వచ్చా ? ఇవ్వచ్చు అంటే కనుక, మధ్యాహ్న, సంధ్యా కాలాల్లో కూడా ఇవ్వచ్చా ?

21. మాములుగా భాగవత సప్తాహం అంటే సద్బ్రాహ్మణునితో జరిపించాలి కదా! అలా కాకుండా ఇంట్లో భాగవత సప్తాహం (పఠనం) చెయ్యాలనుకుంటే, దాని పద్ధతి ఏమిటి ? దానికి పాటించవలసిన నియమాలు ఏమిటి ?

22. ప్రాణాయామము, ధ్యానము art of living లాంటి వాళ్లు బోధిస్తున్నారు కదా? వారి వద్ద నేర్చుకోవచ్చా? అలా నేర్చుకుంటే గురు ముఖతః నేర్చుకున్నట్లు అవుతుందా? ఒకవేళ కాదు అంటే మరి ప్రక్రియ వరకు నేర్చుకుని దేవతని ధ్యానిస్తే సాధనలో ఎదగగలమా ?

23. రోజు ఆవాహనాది షోడశోపచారాలతో శివలింగార్చన చేస్కుంటున్నాను. అయితే పర్వదినాలు, ఉదాహరణకి కృష్ణాష్టమి, రామనవమి అటువంటివి వచ్చినప్పుడు, ఆ రోజులలో ఆ యా దేవతలను మరలా ఆవాహనాది షోడశోపచార పూజా విధానం ఎలా చెయ్యాలి ?